ప్రభాత సమాచారం
https: epaper.prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ శనివారం | 9 నవంబర్ 2024 | ■ 10 పేజీలు



## కాంగ్రెస్ - బీఆర్ఎస్ నాయకుల మధ్య

# ముదిరిన ప్లెక్సీల వివాదం

■ ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు ■ ఫెక్సీల చించివేతతో బోథ్‌లో ఒక్కసారి నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు
■ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసిన నియోజకవర్గ ఇన్‌చార్జీ ఆడే గజేందర్

# మావోల అలజడి

## బెల్లంపల్లి ఎమ్మెల్యేకు మావోస్టుల వార్నింగ్



- ■ హెచ్చరికల నేపథ్యంలో పోలీసులు, స్పెషల్ ఫోర్స్ అధికారుల అలర్ట్..
- ■ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం చుట్టూ భారీ ఆధునిక భద్రత
- ■ క్యాంప్ కార్యాలయం ఎదుట మెటల్ డిటెక్టివ్ తనిఖీ సిస్టం ఏర్పాటు
- ■ బాంబు స్క్వాడ్ కూడా ఏర్పాటు
- ■ రోప్ పార్టీ టీం, సీఐ స్థాయి అధికారితో ఎమ్మెల్యే వినోద్‌కు ఎస్కార్ట్
- ■ త్రీ ప్లస్ త్రీ గన్‌మెన్ స్థాయికి పెంపు
- ■ గట్టి పోలీసు భద్రత మధ్య ఎమ్మెల్యే..
- ■ పట్టణంలో పెరిగిన పెట్రోలింగ్..
- ■ పట్టణంలో రాత్రిళ్ళు, గస్తీ ముమ్మరం

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు పటిష్టమైన ఆధునికమైన పోలీసు భద్రతను ఏర్పాటు చేశారు. ఇటీవల మావోయిస్టు పార్టీ కోల్ బెల్ట్ కార్యదర్శి ప్రభాత్ నుంచి హెచ్చరికలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలకు ఎక్కడా లేని భద్రతను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, తన క్యాంపు కార్యాలయానికి ఏర్పాటు చేశారు. మావోయిస్టుల నుంచి ఎమ్మెల్యేకు పొంచి ఉన్న ముప్పును గ్రహించిన పోలీసు ఉన్నతాధికారులు ఎమ్మెల్యేకు గట్టి పోలీసు భద్రతను ఏర్పాటు చేశారు. పోలీసుబాస్‌ల ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌తో పాటు ఆయనకు ప్రత్యేకంగా సెక్యూరిటీని మరింతగా పెంచారు. మావోయిస్టు పార్టీ నుంచి వరుసగా ఇప్పటి వరకు మూడు పర్యాయాలుగా ఎమ్మెల్యేకు హెచ్చరిక లేఖలు విడుదలయ్యాయి. దీంతో పోలీసు యంత్రాంగం ఒక్కసారిగా అప్రమత్తమైంది. ఉన్నతాధికారులు పోలీసు భద్రతకు చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగానే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌కు ఎన్నడూ లేని విధంగా మెటల్ డిటెక్టివ్ తనిఖీ సిస్టంను ఏర్పాటు చేశారు. అంతే కాకుండా ప్రత్యేక పోలీసు బలగాల భద్రతను కూడా పెంచారు. బాంబుస్క్వాడ్, మెటల్ డిటెక్టివ్, ప్రత్యేక పోలీసు బలగాల పహారా మధ్య ఇక నుంచి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ భద్రత వలయంలో ఉండటం గమనార్హం. మావోయిస్టుల నుంచి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు ఉన్న ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని పోలీస్ యంత్రాంగం భద్రత మరింత పెంచారు.

వివరాలు 2లో





## విద్యార్థుల అస్వస్థతపై విచారణ

ఉట్నూర్ ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా
విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తాం

## తెలంగాణ పునర్నిర్మాణ

# సాధకుడు సీఎం రేవంత్ రెడ్డి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఖానాపూర్‌లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

- ■ సీఎం సంకల్పం గొప్పది
- ■ తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో కీలకం
- ■ ప్రజల మద్దతుతో మూసీకి పునరుజ్జీవం
- ■ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పర్యాయపదం కాంగ్రెస్ ప్రజాపాలన
- ■ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- ■ సీఎంకు పుట్టిరోజు శుభాకాంక్షలు తెలిపిన వెడ్మ బొజ్జు పటేల్..
- ■ అన్నదానం, రక్త దానం చేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

పదేళ్లు కేసీఆర్ కుటుంబపాలనలో దగా పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని పునర్ నిర్మాణం చేపట్టి, పేదల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకమైన పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డిదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి బర్త్ డే వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అథితిగా హాజరై కేక్ కట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పర్యాయపదం కాంగ్రెస్ ప్రజాపాలన అన్నారు.



## నిషేధిత మత్తుపదర్థాలను జిల్లాలో

# సంపూర్ణంగా నిర్మూలించాలి

- ■ గంజాయి సాగు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకోవాలి..
- ■ అధికారులను ఆదేశించిన కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల

నిషేధిత మత్తుపదర్థాలను సంపూర్ణంగా నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి మత్తు పదార్థాల నిర్మూలనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సహా నిషేధిత మత్తు పదార్థాల నిర్మూలనకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లాలోని కెరమరి మండలం దేవాపూర్, అనార్‌పల్లి, తుమ్మగూడ గ్రామంలో పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ వెంకటేష్ దోత్రేతో కలిసి, కాగజ్‌నగర్ మండలం కోసిని గ్రామ పంచాయతీ సందర్శించారు.








# బెల్లంపల్లి ఎమ్మెల్యేకు మావోస్టుల వార్నింగ్

■ పోలీసులు, స్పెషల్ ఫోర్స్ అధికారుల అలర్ట్ ■ ఎమ్మెల్యే, క్యాంప్ కార్యాలయం చుట్టూ భారీ ఆధునిక భద్రత ■ క్యాంప్ ఆఫీస్‌కు మెటల్ డిటెక్టివ్ ఏర్పాటు ■ గట్టి పోలీసు భద్రత మధ్య ఎమ్మెల్యే

**బెల్లంపల్లి, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు పటిష్టమైన ఆధునికమైన పోలీసు భద్రతను ఏర్పాటు చేశారు. ఇటీవల మావోయిస్టు పార్టీ కోల్ బెల్ట్ కార్యదర్శి ప్రభాత్ నుంచి హెచ్చరికలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలకు ఎక్కడా లేని భద్రతను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, తన క్యాంపు కార్యాలయానికి ఏర్పాటు చేశారు. మావోయిస్టు నుంచి ఎమ్మెల్యేకు పొంచి ఉన్న ముప్పును గ్రహించిన పోలీసు ఉన్నత అధికారులు బెల్లంపల్లి ఎమ్మెల్యేకు గట్టి పోలీసు భద్రతను ఏర్పాటు చేశారు. పోలీసుబాస్ ల ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌తో పాటు ఆయనకు ప్రత్యేకంగా సెక్యూరిటీని మరింతగా పెంచారు.

### క్యాంప్ ఆఫీస్‌కు మెటల్ డిటెక్టివ్ భద్రత..

మావోయిస్టు పార్టీ నుంచి వరుసగా ఇప్పటివరకు మూడు పర్యాయాలుగా ఎమ్మెల్యేకు హెచ్చరిక లేఖలు విడుదలయ్యాయి. దీంతో పోలీసు యంత్రాంగం ఒక్కసారిగా అప్రమత్తమైంది. ఉన్నతాధికారులు గట్టి పోలీసు భద్రత కు చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగానే బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌కి ఎన్నడూ లేని విధంగా మెటల్ డిటెక్టివ్ తనిఖీ సిస్టంను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ప్రత్యేక పోలీసు బలగాల భద్రతను కూడా పెంచారు. బాబు స్క్వాడ్ మెటల్ డిటెక్టివ్, ప్రత్యేక పోలీసు బలగాల పహారా మధ్య ఇకనుంచి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ భద్రత వలయంలో ఉండటం గమనార్హం. మావోయిస్టుల నుంచి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు ఉన్న ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని పోలీస్ యంత్రాంగం ఆయనకు ఏర్పాటుచేసిన వ్యక్తిగత భద్రత కూడా మరింత పెంచారు. ఎమ్మెల్యే హోదాలో అందరి లాగానే గడ్డం వినోద్ కు ప్లస్ టు సెక్యూరిటీ గార్డ్స్ ఉండేవారు. అయితే మావోయిస్టు హిట్ లిస్టులో ఉండడంతో ఆయనకు త్రీ ప్లస్ త్రీ సెక్యూరిటీని ఏర్పాటు చేశారు. అంతేకాకుండా భద్రతా చర్యలకుతోడుగా కమిషనరేట్ పరిధి నుంచి ప్రత్యేక సెక్యూరిటీని అదనంగా ఏర్పాటు చేయడం విశేషం.

### గట్టి పోలీసు భద్రత మధ్య ఎమ్మెల్యే..

ఇకనుంచి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సాధారణ భద్రతకు పోలీసులు ఫుల్ స్టాప్ పెట్టారు. గట్టి పోలీసు భద్రత వలయంలో నిత్యం బలగాల పహారా మధ్య ఎమ్మెల్యే గడ్డం వినోద్ లైఫ్ స్టైల్ మారనున్నది. మావోయిస్టుల వార్నింగ్ నేపథ్యంలో బెల్లంపల్లి లో పోలీసుల పనితీరులో ఒక్కసారిగా పెను మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రజా ప్రతినిధులకు ముఖ్యంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు భారీ భద్రత, ఆధునిక రక్షణ చర్యలను పటిష్టం చేసీ మావోయిస్టుల కు సవాల్ విసిరినట్టుగా చర్యలతో పోలీసులు దూకుడు పెంచారు.

### పట్టణంలో పెరిగిన పెట్రోలింగ్..

అధికార పార్టీ ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు మావోయిస్టుల నుంచి అల్టిమేట్ నేపథ్యంలో ప్రభుత్వం పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. పోలీస్ సబ్ డివిజన్ కేంద్రంలో పోలీసుల పనితీరులో వేగం పెరిగింది. మావోయిస్టు పార్టీ లేఖల నేపథ్యంలో ప్రజాప్రతినిధికి భద్రత చర్యలను పటిష్టతతో పాటు పట్టణంలో పోలీసుల పెట్రోలింగ్ మునుపటిలాగా మొదలైంది. పోలీస్ కమిషనరేట్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ బెల్లంపల్లిలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్, ఎమ్మెల్యేకు వ్యక్తిగత భద్రత చర్యలను కనివిని ఎరుగని రీతిలో పెంచారు. దానికి తోడు పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా గట్టి పోలీసు పెట్రోలింగ్‌ను నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే వినోద్‌కు భద్రత చర్యలను పెంపొందించడమే కాకుండా పట్టణంలో కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పోలీసు పెట్రోలింగ్ భద్రత చర్యలను ముమ్మరం చేశారు. పోలీసులు ఇక నుంచి అలా ఉండరు అన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మావోయిస్టుల హెచ్చరిక ప్రకటనలు పోలీసునిఘా, పెట్రోలింగ్ కామన్‌గా మారే పరిస్థితిలు తెచ్చిపెట్టాయి.

### రాత్రిళ్ళు, గస్తీ ముమ్మరం..

బెల్లంపల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో పోలీసు పెట్రోలింగ్ ముమ్మరం చేశారు. మావోయిస్టు పార్టీ కార్యకలాపాలు ఊపందుకు ఉన్నాయని పోలీసులు గ్రహించారు. అంతేకాకుండా ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలకు వార్నింగులు ఎక్కువవడంతో పరిస్థితి చేయి దాటకముందే పోలీసులు అప్రమత్తమయ్యారు. మావోయిస్టులు కాంగ్రెస్ లీడర్లనే కాకుండా పోలీస్ ఆఫీసర్లను సైతం టార్గెట్ చేయడంతో మావోయిస్టు వార్నింగ్‌లను అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నారు. దీంతో ఒక్కసారిగా పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు యంత్రాంగాన్ని అలర్ట్ చేశారు. బెల్లంపల్లి కేంద్రంగా ఎమ్మెల్యే గడ్డ వినోద్ నివాస ప్రాంతంతో పాటుగా మందమర్రి,కాసిపేట, తాండూర్, రామకృష్ణాపూర్, నెన్నెల, భీమిని, కన్నెపల్లి, వేమనపల్లి మండలాల్లో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. మునుపెన్నడూ లేని విధంగా పెట్రోలింగ్, రాత్రి గస్తీలు ముమ్మరమయ్యాయి. అంతేకాకుండా కార్బన్ సెర్చ్‌లతో గ్రామాలు, పట్టణాల్లో నిర్బంధ సోదాలు నిత్యకృత్యంగా మారాయి.



# కబ్జా చేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదు

**బెల్లంపల్లి, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**



కబ్జా చేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో కాంగ్రెస్ లీడర్లపై మావోయిస్టు పార్టీ చేసిన భూ కబ్జాల ఆరోపణలపై ఆయన స్పందించారు. ఈ మేరకు క్యాంప్ ఆఫీసులో శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే అనుచర వర్గం భూకబ్జాలకు పాల్పడుతుందని ఇటీవల మావోయిస్టు పార్టీ కోల్బెల్ట్ కార్యదర్శి ప్రభాత్ చేసిన ఆరోపణలు తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పందించారు. బెల్లంపల్లిలో కబ్జాలకు ఎవరు పాల్పడినా సహించేది లేదని అన్నారు. తన పార్టీకి చెందిన వారైనప్పటికీ విచారణ చేసి భూ కబ్జాల నిగ్గు తేలుస్తానని స్పష్టం చేశారు. భూ కబ్జాలపై విచారణకు సమావేశంలోనే అధికారులకు ఆయన ఆదేశాలు ఇచ్చారు. ఈ విచారణలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు ఎవరైనా కబ్జాకు పాల్పడినట్లు రూఢీ అయితే ఖచ్చితంగా కఠినంగా శిక్షలు ఉంటాయని స్పష్టం చేశారు. తన రాజకీయ జీవితంలో ఎలాంటి అవినీతి, అక్రమాలకు చోటు లేదని తెలిపారు. మచ్చలేని రాజకీయ జీవితం తనదని పేర్కొన్నారు. చెన్నూరు లో మంత్రిగా పనిచేసిన తన రాజకీయ జీవితంలో ఒక్క తప్పు కూడా లేదన్నారు. కాక వెంకటస్వామి కుమారుడిగా ప్రజాసేవకు అంకితమై పని చేస్తున్నానన్నారు. బెల్లంపల్లి ప్రజలు తనపై ఎంతో నమ్మకం ఉంచి పదవి అప్పజెప్పారని గుర్తు చేశారు. బెల్లంపల్లి ప్రజల రుణం తీసుకునేందుకు సీన్సియర్ గా పనిచేస్తున్నా అన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ భూ కబ్జాలను ఎప్పటికప్పుడు కంట్రోల్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే సహించేది లేదన్నారు. అలాగే కబ్జా చేసిన భూములను ఇప్పటికే స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. సమావేశంలో బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ మత్తమరి సూరిబాబు, జిల్లా నాయకులు మునిమంద రమేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య ఫ్లెక్సీ వార్

- ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు - ఫెక్సీల చించివేతతో బోథ్‌లో ఒక్కసారి నెలకొన్న ఉద్రిక్త
- ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసిన నియోజకవర్గ ఇన్‌చార్జీ ఆడే గజేందర్

**బోథ్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండలంలో కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీల మధ్య ఫ్లెక్సీ రగడ నెలకొంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం ఇంచార్జి ఆడె గజేందర్ మార్కెట్ చైర్మన్ బొడ్డు గంగారెడ్డిలకు సంబంధించిన ఫ్లెక్సీని స్థానిక పొచ్చేర క్రాస్ రోడ్డు వద్ద కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేశారు. అయితే బీఆర్ఎస్ నాయకుడు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి అడ్డుగా కాంగ్రెస్ నాయకుల ఫ్లెక్సీ ఏర్పాటు చేశారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీనికింద పడేశారు. దాంతో రగడ నెలకొంది. నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తన సమక్షంలోనే దగ్గర ఉండి మరీ ఫ్లెక్సీని చించి వేయించారని ఎమ్మెల్యే గుండాయిజం చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇతర పార్టీల ఫ్లెక్సీలు చించడం ఒక ఎమ్మెల్యేగా అతనికి తగదని పనికిమాలిన చర్యలు మానుకోవాలని ఘాటుగా హెచ్చరించారు. ఫ్లెక్సీ చించివేత విషయమై ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పై ఎస్సై ప్రవీణ్ కు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే చేసిన పనికి






వ్యతిరేకంగా శనివారం నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దిష్టిబొమ్మను దగ్ధం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అయితే ఈ విషయంపై బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కౌంటర్ ఇచ్చాయి. కాంగ్రెస్ వాళ్లు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ, బీఆర్ఎస్ పార్టీ వాళ్లు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ కి అడ్డుగా ఏర్పాటు చేశారని, ఇదివరకే అక్కడ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఫ్లెక్సీ ఉందని కావాలనే మా ఫ్లెక్సీకి అడ్డుగా కాంగ్రెస్ వాళ్ల ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ఒక ఎమ్మెల్యేను కించపరిచే విధంగా కాంగ్రెస్ వాళ్లు వ్యవహరించడం వారి అహంకారానికి నిదర్శనమన్నారు. బీఆర్ఎస్ ఫ్లెక్సీ ముందు కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీ ఎందుకు పెట్టారు అని ప్రశ్నించారు. ఈ ఫ్లెక్సీ వివాదంతో సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు ఘాటుగా విమర్శించుకుంటున్నారు.

రైతులకు న్యాయం జరగనప్పుడు

# మార్కెట్ ఆఫీస్ ఎందుకు?

## ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**బోథ్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**



వ్యవసాయ మార్కెట్ కార్యాలయాలు అనేటివి రైతులకు చెందిన వని రైతుల సమస్యలు పరిష్కారం కానప్పుడు ఆ వ్యవసాయ మార్కెట్లు ఉండి లాభమేమిటి అని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు న్యాయం జరుగుతలేదని అందుకు నిరసనగా శుక్రవారం ప్రారంభమైన పలు జిన్నింగ్ మిల్లుల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే గైరాజరయ్యారు. సీసీఐ అధికారులు, మార్కెట్ అధికారులు పత్తి పంట కొనుగోలు విషయంలో రైతులను పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తేమ విషయంలో కొర్రీలు పెడుతున్నారని ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ రైతులను అవస్థల పాలు చేస్తున్నందున జిన్నింగుల ప్రారంభోత్సవాలను బహిష్కరించానని తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం రైతుల పట్ల సానుకూలంగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ప్రభాత సమాచారం Digital Edition
తెలంగాణ తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్ జిల్లా వార్తలు
TELANGANA TELUGU DAILY




## కళాశాలలోనల్లా కనెక్షన్
# ప్రారంభించిన కమిషనర్

**ఆదిలాబాద్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కామర్స్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ సివిఎన్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో నూతన నల్లా కనెక్షన్ ఏర్పాటు చేయగా కమిషనర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. నల్ల నీరు విద్యార్థులకు దాహార్తిని తీర్చడానికి ఉపయోగపడే విధంగా వాడుకోవాలన్నారు. నీటిని వృధా చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.అతిక్ బేగం, నిర్వహణ సిబ్బంది షరీఫమ్మ, వనిత, వినోద, సుదర్శన్, కవిత, రమేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్వెటర్ల పంపిణీ



**ఆదిలాబాద్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలో గల భవిత కేంద్రంలో అంగవైకల్యం గల విద్యార్థులకు స్వెటర్లను పంపిణీ చేశారు. సేవా దృక్పథంతో తనవంతు సహాయంగా డాక్టర్ దత్తు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్వెటర్లు పంపిణీ చేశారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో దత్తు ఫౌండేషన్ అధ్యక్షులు కుమార్, అమన్ ఫౌండేషన్ అధ్యక్షులు అర్బాత్ ఖాన్, హెడ్ మాస్టర్ లక్ష్మణ్, రాజన్న ఉన్నారు.

# ఎంఈఓకు ఘన సన్మానం



**బోథ్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండల నూతన ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన కుమ్మరి పోశెట్టిని పీఆర్టీయూ బోథ్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల అధ్యక్షులు ఆర్టివి ప్రసాద్, ఉపాధ్యక్షుడు సంగు స్వామి, ప్రధానోపాధ్యాయులు మహమూద్ హుస్సేన్, హన్మండ్లు, ఉపాధ్యాయులు ముంతాజ్ ఖాన్ రజిత పుష్పల శ్రీనివాస్ రవిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

**ఆదిలాబాద్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ మహిళా పోలీసు స్టేషన్ ను శుక్రవారం డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితులతో గౌరవంగా వ్యవహరించాలని, వారి సమస్యలను మర్యాదపూర్వకంగా విని పరిష్కరించే దిశగా సిబ్బంది విధులను నిర్వర్తించాలని సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా స్టేషన్ ను తనిఖీ చేసినట్లు డీఎస్పీ తెలిపారు. సీఐ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

# మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి



## అభ్యర్థులకు సర్టిఫికెట్లు బహుకరణ

**ఆదిలాబాద్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

వృత్తి విద్యా శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలని అదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జీ కంది శ్రీనివాస్ రెడ్డి అన్నారు. షిరిడి సాయి సేవ సమితి, స్వామి రామానుజ తీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని విద్యానగర్ లో గల వృత్తి విద్యా శిక్షణా కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సర్టిఫికెట్లు అందజేశారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి గుర్తింపు పొందాలన్నారు. ఇక్కడ శిక్షణ పూర్తయిన తర్వాత వృత్తిని వదిలేయకుండా సొంతంగా కేంద్రాలు ఏర్పాటు చేసి ఆయా వృత్తిలో నిలదొక్కుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం టైలరింగ్ రంగంలో ఎదగడానికి మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. వృత్తిపై శ్రద్ధ పెట్టి కష్టపడి పని చేస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చన్నారు. గత మూడు నెలలుగా టైలరింగ్, కంప్యూటర్ డిజైన్, ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్ లలో శిక్షణ పొందిన అభ్యర్థులకు ఆయన సర్టిఫికెట్లు బహుకరించారు. కార్యక్రమంలో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ డైరెక్టర్ పీఎస్ ఆర్ లక్ష్మి, ఇన్చార్జి కృష్ణ విహారి, షిరిడి సాయి సేవ సమితి అధ్యక్షుడు దెబ్బడి అశోక్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## నేడు యథావిధిగా
# పత్తి కొనుగోళ్లు

**ఆదిలాబాద్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో రెండవ శనివారం కూడా యథావిధిగా పత్తి కొనుగోళ్ల ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం పేర్కొన్నారు. పత్తి కోనుగోలు సీసీఐ, ప్రైవేట్ ద్వారా యదావిధిగా కొనసాగుతుందన్నారు. రైతులు పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కావున జిల్లాలోని పత్తి రైతులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.



# జిల్లాలో నేటి నుంచి ఇంటింటి సమగ్ర సర్వే





## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

సామాజిక, ఆర్థిక, రాజకీయ,విద్య, ఉపాధి, కుల ఇంటింటి సర్వే శనివారం నుంచి జిల్లాలో పూర్తి స్థాయిలో ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఈ మేరకు శుక్రవారం సంబంధిత సర్వే మండల టీంలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా మూడు రోజుల పాటు హౌస్ లిస్టింగ్ శుక్రవారంతో ముగిసిందన్నారు. సర్వేలో ఒక్క ఇల్లు కూడా తప్పిపోకుండా చూడాలన్నారు. సరైన సమాచారాన్ని ఫారంలో నమోదు చేయాలని కోరారు. అదే విధంగా స్టిక్కర్ ఇంటింటికీ అతికించే క్రమంలో యజమాని పేరు, వార్డు నెంబర్, క్రమ సంఖ్య, తదితర వివరాలు సరిగా ఉన్నాయో, లేదో సరి చూసుకోవాలన్నారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు సర్వే నిర్వహించిన బ్లాక్ లో మరోసారి సరిచూడాలన్నారు. అలాగే స్టిక్కర్ ఇంటింటికీ అతికించే క్రమం లో యజమాని పేరు, వార్డ్ నెంబర్, క్రమ సంఖ్య, తదితర వివరాలు సరిగా ఉన్నాయో లేదో సరిచూసుకుని స్టిక్కర్లు అతికించాలనీ తెలిపారు. గ్రామంలో, మున్సిపాలిటీలలో సర్వే పూర్తి స్థాయిలో జరిగితే, మళ్లీ ఒకసారి ఎన్యుమరేటర్లు, సుపర్వైజర్లు సర్వే నిర్వహించిన బ్లాక్‌లో ఒక సారి సరిచూసుకుని ఏ ఒక్క ఇల్లు కూడా మిస్ అవ్వలేదని నిర్ధారించుకొని ఆ బ్లాక్‌లో పూర్తి సర్వే నిర్వహించడం జరిగిందనీ అనౌన్స్ మెంట్ చేసి వీడియో రికార్డింగ్ చేయాలని తెలిపారు. ఈ సర్వేకు సంబంధించి ఇంటింటి వివరాలను సేకరించి స్టిక్కర్లు వేసే ప్రక్రియ ఈ రోజుతో పూర్తవుతుందని, ఈ నెల 9 రేపటి నుండి సమగ్ర సర్వే మొదలవుతుంద న్నారు. సేకరించిన వివరాలను కంప్యూటరైజ్డ్ చేయడానికి సుశిక్షితులైన డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించడం జరిగిందనీ ఈ సర్వేలో ప్రతీ ఒక్క కుటుంబం పాల్గొనేలా ప్రతీ రోజూ విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. అనంతరం ఆ బ్లాక్ లో పూర్తి సర్వే నిర్వహించినట్టు అనౌన్స్ మెంట్ చేసి వీడియో రికార్డింగ్ చేయాలని సూచించారు. సేకరించిన వివరాలను కంప్యూటరైజ్డ్ చేయడానికి సుశిక్షితులైన డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించినట్టు తెలిపారు. ఏమైనా సందేహాలు , సలహాల కోసం సంబంధిత ప్రత్యేక అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఏ ఇంటిని కూడా వదలకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సర్వే టీమ్ ఎలాంటి పొరపాట్లు జరగకుండా అతి జాగ్రత్తగా సర్వే నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా పూర్తి చేసేందుకు చిత్తశుద్ధితో కృషిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ ఉత్పల్ కుమార్

**ఇచ్చోడ, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వాలు అందించే బీమా పథకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని లీడ్ బ్యాంక్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఉత్పల్ కుమార్ దామ్ తెలిపారు. శుక్రవారం ఇచ్చోడ మండలంలోని దుబార్ పేట్ గ్రామంలో జన సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన పథకాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించి మాట్లాడారు. తక్కువ రూపాయలతో కేంద్ర ప్రభుత్వం బీమా పథకం అందిస్తుందని సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు ఆసరాగాపై బీమా పథకాలు ఉపయోగపడతాయన్నారు. బ్యాంకులో పొదుపు ఖాతాలు, డిపాజిట్లు, రుణాలు, సైబర్ నేరాలపై ఖాతాదారులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ విజయ్, ఆర్థిక అక్షరాస్యత సంస్థ కౌన్సిలర్లు సంతోష్, అరవింద్,ధంజి, ఎస్బిఐ సర్వీస్ పాయింట్ సాగర్ పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
ప్రజా సమస్యలే అజెండాగా అక్షరాలు సంధించే సామర్థ్యం ఉన్న పాత్రికేయులు కావలెను. తెలుగులో రాయగల సమర్థత సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు..
ప్రభాత సమాచారం మీకు సరైన వేదిక.
ఆదిలాబాద్ జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో రిపోర్టర్లు కావలెను
ఆదిలాబాద్ రూరల్, జైనాథ్, గుడిహత్నూర్, మావాల, సిరికొండ, నేరడిగొండ బజార్‌హత్నూర్, ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్, తాంసి, భీంపూర్ తలమడుగు, బేల
ప్రభాత సమాచారం ఆదిలాబాద్ Digital Edition
ఆసక్తి ఉన్నవారు
9440977660, 9110718194
నెంబర్‌కు ఫోన్ చేసి, వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

ప్రభాత సమాచారం Digital Edition
తెలంగాణ తెలుగు దినపత్రిక
మంచిర్యాల జిల్లా వార్తలు
TELANGANA TELUGU DAILY

# స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**మంచిర్యాల, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ ఈ.ఆర్.ఓ.లు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, చంద్రకళలతో కలిసి తహసిల్దార్లు, ఎన్నికల అధికారులతో ఓటరు జాబితా పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ 18 సంవత్సరాల వయసు నుండి అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో నమోదు చేయాలని, స్పష్టమైన జాబితా రూపొందించాలని తెలిపారు. నూతన ఓటరు నమోదుకు ఫారం 6 ద్వారా దరఖాస్తు స్వీకరించాలని, సవరణలో భాగంగా పేర్లు, చిరునామా, ఇతర తప్పుల సవరణ కొరకు అందిన దరఖాస్తులను పరిష్కరించాలని, మరణించిన వారి వివరాలు జాబితా నుండి తొలగించేందుకు భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి తొలగించాలని తెలిపారు. పంచాయితీ ఎన్నికల కొరకు ఓటర్ జాబితా ముఖ్యమని తెలిపారు. ఓటరు జాబితాలో తొలగింపులు, చేర్పులపై ప్రత్యేక దృష్టి సారించాలని, దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముసాయిదా జాబితా పై అందిన ఫిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరణ సమయంలో వ్యక్తిగత స్టేట్మెంట్ తీసుకోవాలని, అన్ని దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. నూతన ఓటరు నమోదు కొరకు జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 తేదీలను ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందని, 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరూ తమ వివరాలను ఓటరు జాబితాలో తప్పని సరిగా నమోదు చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటరు జాబితా సవరణ కొరకు బూత్ స్థాయి అధికారులతో ఇంటింటా సర్వే చేపట్టడం జరిగిందని తెలిపారు. అక్టోబర్ 29వ తేదీన ఓటర్ జాబితా ముసాయిదా





ప్రకటించడం జరిగిందని, ఇట్టి జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే బూత్ స్థాయి అధికారులకు తెలియజేయాలని అన్నారు. అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం అనంతరం తుది జాబితా ప్రకటిస్తామని తెలిపారు. జిల్లాలో ఓటరు సవరణ కార్యక్రమాన్ని జిల్లా అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో చేపట్టిందని, ఈ నెల 9, 10 తేదీలలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 235, పోలింగ్ కేంద్రాలు, జైపూర్ మండలం ఇందారం గ్రామంలో ఏర్పాటు చేసిన 109, 110 పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిసరాలు, ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటరు జాబితా వివరాలను పరిశీలించారు. 18 సంవత్సరాల వయసు నుండి అర్హత కలిగిన ప్రతి ఒక్కరు తమ వివరాలు ఓటరు జాబితాలో నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



## సమర్ధవంతంగా సర్వేను నిర్వహించాలి

**బెల్లంపల్లి, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం చేపట్టిన సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేను సమర్ధవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం 6, 21 వార్డుల్లో, తాళ్లగురిజాలలో కొనసాగుతున్న సర్వేను ఆర్డీవో హరికృష్ణ, డీపీవో వెంకటేశ్వర్‌రావుతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ సర్వేలో భాగంగా ముందు ఇండ్ల సర్వే పూర్తి చేసి గుర్తించిన ఇండ్లకు స్టిక్కర్లు అతికించాలన్నారు. శుక్రవారం నుంచి గుర్తించిన ఇండ్లలో నివసిస్తున్న కుటుంబ సభ్యుల సర్వే ప్రారంభిస్తారన్నారు. సర్వే నిర్వహణలో ఏమైనా అనుమానాలుంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువు తేదీలోగా సర్వే ప్రక్రియపూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## కుల గణన ప్రారంభం...

**కాసిపేట, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం చేపట్టిన ఆర్థిక రాజకీయ సామాజిక కుల గణన సర్వే శుక్రవారం కాసిపేటలో ప్రారంభమైంది. 75 మంది ఎన్యుమరేటర్లు పనిచేస్తున్నారు. శుక్రవారం కోమటిచేను, ముత్యంపల్లిలో చేస్తున్న సర్వేను ఎంపీడీవో సత్యనారాయణసింగ్, ఎంపీవో సప్దర్‌అలీలు పరిశీలించారు. సర్వేను పకడ్బందీగా చేపట్టాలన్నారు.

## సీఎం రేవంత్ జన్మదిన వేడుకలు



**జన్నారం, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శుక్రవారం జన్నారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంచుకున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు బ్రెడ్ ప్యాకెట్లు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్ మేకల మాణిక్యం, రాజశేఖర్ మత్స్య శంకరయ్య ఇందయ్య దుమల రమేష్ ఇసాక్ లక్ష్మీనారాయణ, దాముఖ కరుణాకర్ గోపి సత్యనారాయణ, షాకీర్, బండారి స్వామి,ప్రశాంత్ నందు నాయక్ అజారుద్దీన్, ముజ్జు ఈర్నాల గంగన్న, గంగన్న పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆర్టీసీ బస్ స్టాప్ ప్రారంభం



**బెల్లంపల్లి, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల నుండి ఆసిఫాబాద్ వెళ్లే రహదారి గుండా ఎవరైనా పేషెంట్లు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లేవారి కోసం నియోజకవర్గ ప్రజలు, కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ అభ్యర్థన మేరకు ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్ స్టాప్ ఏర్పాటు చేసినట్లు ఎంపి గడ్డం వంశీకృష్ణ,ఎమ్మెల్యే గడ్డం వినోద్ లు తెలిపారు.శుక్రవారం బెల్లంపల్లి 100పడకల ఆసుపత్రి వద్ద ఆర్టిసి బస్సును ఎంపీ ఎమ్మెల్యేలు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతు ఆర్టీసీ బస్ కాల్ టెక్స్ పెట్రోల్ బంక్, గంగారం నగర్ ప్రభుత్వ ఆసుపత్రి,బుగ్గ దేవాలయం వెళ్లే ద్వారం వద్ద బస్టాప్ లను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే పేషంట్‌లు గత కొన్ని సంవత్సరాలుగా బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడ్డారని వారి సౌకర్యార్థం ఆర్‌టిసి అధికారులతో మాట్లాడి బస్ స్టాప్ ఏర్పాటు చేసినందుకు ఎంపి, ఎమ్మెల్యే కౌన్సిలర్ లకు స్థానిక వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆర్పి రజిత రాజేశ్వరి, మాధ వి, లక్ష్మి, రంజిత, గౌరక్క, రాజమ్మ, సువర్ణ, యశోద, రాజేశ్వరి, మంజుల, స్వరూప,అనంత లక్ష్మి,మల్లేశ్వరి, సజ్జు, శ్యామల, కవిత, సరస్వతి, మౌనిక గౌతమి, మంజుల, రేణుక, విజయ ,మరియు గుండ మాణిక్యం, సిపిఐ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, నాగనవేణి ఐలయ్య, నాగన వేణి చంద్రయ్య, తిప్పర వేణి శంకర్, కాంగ్రెస్ నాయకులు జిల్లపెల్లి శ్రీనివాసు, నాగన వేణి నరేష్, మాచర్ల గట్టయ్య, సుద్దాల ప్రవీణ్, సలీం ,ఇంతియాజ, ముజీబ్ ఖాన్, అన్ను బాయ్, కోళ్ల ఫారం కృష్ణ, రవి, గుర్రం అశోక్, మల్యాల రవి ,దుర్గం నాగేష్ ,కొమ్ము కృష్ణ, పులి శ్రీను, పర్వతాలు, అజ్జు, రహమతుల్లా పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఆధ్వర్యంలో తేనె తుట్టెల తొలగింపు

**బెల్లంపల్లి, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణ శివారు పోచమ్మ చెరువు స్మశాన వాటిక వద్ద ట్యాంకుపై ఉన్న తేనె తుట్టెను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి తొలగించారు. గత కొన్ని నెలలుగా స్మశానానికి అంత్యక్రియలకు వచ్చిన వారిపై తేనె తుట్టెలు కుట్టడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల పలుమార్లు తేనెతీగలు పలువురిపై దాడి చేసిన విషయం తెలిసిందే. దీంతో పట్టణవాసులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో మున్సిపల్ అధికారులు స్పందించి తేనె తుట్టెను తొలగించారు.

విలేకరులు కావలెను
ప్రజా సమస్యలే అజెండాగా అక్షరాలు సంధించే
సామర్థ్యం ఉన్న పాత్రికేయులు కావలెను. తెలుగులో రాయగల
సమర్థత సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు..
ప్రభాత సమాచారం మీకు సరైన వేదిక.
మంచిర్యాల జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో రిపోర్టర్లు కావలెను
మంచిర్యాల, నస్పూర్, లక్షెట్టిపేట, దండేపల్లి, హాజీపూర్, చెన్నూరు, బెల్లంపల్లి, కాసిపేట, తాండూరు, భీమిని, నెన్నెల, వేమనపల్లి, భీమారం, కోటపల్లి, జైపూర్, మందమర్రి, జన్నారం
ప్రభాత సమాచారం ఆదిలాబాద్ Digital Edition
ఆసక్తి ఉన్నవారు
9440977660, 9110718194
నెంబర్‌కు ఫోన్ చేసి, వాట్సాప్‌లో
మీ బయోడేటాను పంపండి.

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

**మంచిర్యాల, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నందు వివిధ పోస్టుల భర్తీకి అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్ అసిస్టెంట్-1 స్టెనో / టైపిస్ట్-1, రికార్డ్ అసిస్టెంట్-1 పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని, ఈ నెల 22వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా మంచిర్యాల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, న్యాయ సేవా సదన్, జిల్లా న్యాయస్థానం-మంచిర్యాల కు చేరే విధంగా రిజిస్టర్డ్ పోస్ట్ / కొరియర్ ద్వారా మాత్రమే పంపించాలని, నేరుగా దరఖాస్తులు స్వీకరించబడవని, అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే పోస్ట్ వివరాలు కవర్ పై తప్పనిసరిగా రాయాలని తెలిపారు. డిసెంబర్ 8వ తేదీ ఉదయం 10.30 గంటలకు జిల్లా కేంద్రంలోని జిల్లా న్యాయస్థానం భవన సముదాయంలో వ్రాత పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఏ స్థాయిలోనైనా సదరు నోటిఫికేషన్ ను రద్దు చేసే అధికారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కలిగి ఉంటారని తెలిపారు. ఇతర వివరాలకు http://ecourts.gov.in/mancherial వెబ్ సైట్ లో సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ప్రభాత సమాచారం Digital Edition
తెలంగాణ తెలుగు దినపత్రిక
కుమరం భీం జిల్లా వార్తలు
TELANGANA TELUGU DAILY

https: epaper.prabhathasamacharam.com

# ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

**ఆసిఫాబాద్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లాలోని కెరమరి మండలం దేవాపూర్, అనార్‌పల్లి, తుమ్మగూడ గ్రామపంచాయతీలలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి లతో కలిసి, కాగజ్ నగర్ మండలం కోసిని గ్రామపంచాయతీ లోని పోలింగ్ కేంద్రాలు, కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి సందర్శించి బూత్ స్థాయి అధికారులకు తగు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణలో ఏర్పాటుచేసిన రంగవల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో అర్హత గల ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు చేయాలని, నూతన ఓటరు నమోదుకు ఫారం 6 ద్వారా దరఖాస్తు స్వీకరించాలని, సవరణలు భాగంగా పేర్లు, చిరునామా, ఇతర తప్పుల సవరణ కొరకు అందిన దరఖాస్తులను పరిష్కరించాలని, మరణించిన వారి వివరాలు జాబితా నుండి తొలగించేందుకు భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి తొలగించాలని తెలిపారు. ఓటరు సవరణ కార్యక్రమం ప్రతి సంవత్సరం కొనసాగుతుందని, ఓటరు జాబితా సవరణ



కొరకు బూత్ స్థాయి అధికారులతో ఆగస్టు 20వ తేదీ నుండి సెప్టెంబర్ 15వ తేదీ వరకు ఇంటింటా సర్వే చేపట్టడం జరిగిందని తెలిపారు. అక్టోబర్ 29వ తేదీన ఓటర్ జాబితా ముసాయిదా ప్రకటించడం జరిగిందని, ఇట్టి జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే బూత్ స్థాయి అధికారులకు తెలియజేయాలని అన్నారు. అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం అనంతరం జనవరి 1, 2025 న తుది జాబితా ప్రకటిస్తామని తెలిపారు. జిల్లాలో ఓటరు సవరణ కార్యక్రమాన్ని జిల్లా అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో చేపట్టిందని, ఈ నెల 9, 10 తేదీలలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీలు పాల్గొని గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, అధికారులు, తహసీల్దార్‌లు, మండల పరిషత్ అధికారులు, బూతుస్థాయి అధికారులు పాల్గొన్నారు.



# మతం మారితే రిజర్వేషన్ రద్దు చేయాలి



**బెజ్జూర్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని శుక్రవారం ఆదివాసి భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం మండల ఉపాధ్యక్షులు మానేపెల్లి మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆదివాసి ప్రజలు, కొలవార్ ప్రజలు నివాసిస్తున్నటువంటి కొమరం భీం మరియు మంచిర్యాల జిల్లాలో ఉన్నటువంటి ఆదివాసీ కొలవార్ ప్రజలు వేరే మతంలోకి వెళ్లడం జరిగింది. వారికి ఇక ముందు ఈ కులగణ సర్వేలో వారికి ఎస్టి రిజర్వేషన్ వర్తించకుండా అధికారులు రద్దు చేయాలన్నారు. అదే విధంగా వారు ఏ మతం లోకి వేళ్ళరో ఆ మతం యొక్క క్యాస్ట్ రయించుకోవాలని. పొరపాటున వారు ఎస్టి అని రయించుకొంటే వారి పై, అధికారులుపై చట్ట పంమైన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు. సమస్త ఆదివాసీ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా కులగణన సర్వే ప్రారంభం అయింది. ఆదివాసీ ప్రజలు వేరే మతలలోకి వెళ్ళారు. ఐన కూడా వారు ఎస్టిలుగానే కొనసాగుతున్నారు. ఇప్పుడు వారందరినీ గుర్తించి ఈ కుల గణనలలో ఎ మతంలోకి వెళ్లారో అమతం యొక్క కులం రాయించుకొనేటట్లు చెయ్యాలన్నారు. కార్యక్రమంలో కొమురం భీం జిల్లా సహాయ కార్యదర్శి పోల్క వెంకటేష్, నాయకులు పెద్దల వెంకటి, మనేపెల్లి బాపురావు, గణేష్, బాపు పాల్గొన్నారు.

# దర్గాలో ప్రార్థనలు చేసిన ఎమ్మెల్సీ దండే విఠల్



**కాగజ్‌నగర్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం కాగజ్ నగర్ పట్టణలోని ఇర్ఫాన్ నగర్ కాలనీలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ముస్లిం మతపెద్దలతో కలిసి దర్గాలో దువ(ప్రార్థనలు)చేశారు. అనంతరం పిల్లలకి, యువకులకు మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, టిపిసిసి మెంబర్ అర్షద్ హుస్సేన్,కౌన్సిలర్ శరత్,మాజీ కౌన్సిలర్ షబ్బీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**ఆసిఫాబాద్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కేవీపీ అగ్రోటెక్, కొండపల్లిలోని గౌరీనాథ్ వైట్ గోల్డ్ జిన్నింగ్ మిల్లుల్లో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా మార్కెటింగ్ అధికారి అశోక్ అహ్మద్‌లతో కలిసి పత్తి కొనుగోలును ప్రారంభించారు. పత్తి తేమ 8 శాతం నుంచి 12 శాతం లోపు ఉంటే ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర లభిస్తుందని చెప్పారు. రైతులు నిబందనలు పాటించాలని కోరారు. మిగితా జన్నింగ్ మిల్లులలో కొనుగోలు ప్రక్రియ త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతకుముందు కలెక్టరేట్‌లో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, గౌండ్ రత్న అవార్డు గ్రహీత సీడాం అర్జున్ కు కలెక్టర్ ఫండ్ నుంచి 50 వేల రూపాయల విలువగల బ్యాటరీ ట్రై సైకిల్ ను అందజేశారు. టెలికాం సేవల విస్తరణపై పలు టెలికాం ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

# మహాసభలకు వెళ్లిన నాయకులు

**జన్నారం, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

మందమర్రి పట్టణంలో జరిగే సీపీఐ(ఎం) మూడవ జాతీయ సభలకు జన్నారం మండల సీపీఐ(ఎం) పార్టీ నాయకులు శుక్రవారం తరలివెళ్లారు. సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కనికరం అశోక్ మాట్లాడుతూ.. ఈ జాతీయ మహాసభలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.తరలి వెళ్లిన వారిలో సీపీఐ(ఎం) పార్టీ నాయకులు కూకటికారి బుచ్చయ్య కొండ గొర్ల లింగన్న, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోతు విజయశంకర్, కిషన్ లక్ష్మణ్ రాజన్న జయక్క అంజన్న తదితరులు తరలి వెళ్లారు.



# 20 రోజుల్లో మూడు ఆపరేషన్‌లు

**ప్రాణాపాయ స్థితిలో మహిళ - కుటుంబ సభ్యుల ఆందోళన - రంగంలోకి దిగిన వైద్య అధికారుల బృందం**

**మంచిర్యాల, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

20 రోజుల్లో మూడు ఆపరేషన్‌లు చేయడంతో మహిళ ప్రాణపాయ స్థితిలోకి చేరింది. గమనించిన వైద్యులు హైదరాబాద్‌కు రిఫర్ చేయడంతో హాస్పిటల్ ఎదుట కుటుంబ సభ్యులు గురువారం అర్థరాత్రి ఆందోళనకు దిగారు.కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కి చెందిన శివిని ఆమని (42) కు కడుపు నొప్పి రావడంతో భర్త మంచిర్యాల జిల్లా కేంద్రంలోని టచ్ హాస్పిటల్‌లో అక్టోబర్ 15న తీసుకోచ్చారు. పరీక్షించిన వైద్యులు కడుపులో గడ్డలు ఉన్నాయని సర్జరీ చేయాలని తెలిపారు. కుటుంబ సభ్యుల అంగీకారంతో పేషెంట్‌ను హాస్పిటల్‌లో అడ్మిట్ చేసుకొని సర్జరీ చేసిన గడ్డలు తొలగించిన రెండు రోజుల తరువాత, కడుపులో పేగులకు ఇన్ఫెక్షన్ అయిందని మరొక సర్జరీ చేసినట్లు ఆమని భర్త పేర్కొన్నారు. మరో రెండు రోజుల అనంతరం కడుపులో చీము వచ్చిందని మరో సర్జరీ చేయాల్సి ఉందని వరుసగా మూడు సర్జరీ లు చేశరని.మూడు సర్జరీ ల అనంతరం కోలుకున్నా ఆమని కి ఉన్నట్టుండి కిడ్నీ లు ఫైల్ అయ్యాయని డయాలసిస్ చేయాల్సి ఉందని చెప్పి రెండు రోజులు డయాలసిస్ చేసి పరిస్థితి విషమంగా ఉందని హైదరాబాద్‌కు రిఫర్ చేశారంటు ఆమని భర్త ఆవేదన వ్యక్తం చేశాడు. 25 రోజులుగా హాస్పిటల్‌లో ఉంచుకొని మూడు సర్జరీలు చేశారని, 10 లక్షల బిల్ అయిందని 4 లక్షలు అమౌంట్ కట్టిమని, ఇంకా 6 లక్షలు కట్టాల్సి ఉందని హాస్పిటల్ సిబ్బంది బిల్ కట్టి పేషెంట్ ను తీసుకెళ్లమంటున్నారన్నారు.ప్రాణాపాయ స్థితిలోకి తీసుకోచ్చి చేతులు దులుపుకోవాలి హాస్పిటల్ సిబ్బంది చూస్తున్నట్లు బాధితుడు వాపోయాడు. సమాచారం అందుకున్న జిల్లా వైద్య అధికారి శుక్రవారం ప్రత్యేక కమిటీతో టచ్ హాస్పిటల్‌లో ఉన్న రోగి పరిస్థితి, రోగికి సంబంధించిన కెషీట్ వివరాలు సేకరిస్తున్నారు. మూడు రోజుల్లో విచారణ చెపట్టి వివరాలు తెలియజేస్తామని జిల్లా వైద్య అధికారి హరీష్ పేర్కొన్నారు.

విలేకరులు కావలెను

ప్రజా సమస్యలే అజెండాగా అక్షరాలు సంధించే సామర్థ్యం ఉన్న పాత్రికేయులు కావలెను. తెలుగులో రాయగల సమర్థత సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు..
ప్రభాత సమాచారం మీకు సరైన వేదిక.

కుమ్రంభీం జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో రిపోర్టర్లు కావలెను

సిర్పూర్(టి), చింతలమానేపల్లి, కౌటాల, పెంచికల్‌పేట్, సిర్పూర్, దహేగాం, నార్నూర్, గాదిగూడ, జైనూర్, కెరమెరి, సిర్పూర్(యు),లింగాపూర్, తిర్యాణి, వాంకిడి, రెబ్బెన

ప్రభాత సమాచారం ఆదిలాబాద్ Digital Edition

ఆసక్తి ఉన్నవారు
9440977660, 9110718194
నెంబర్‌కు ఫోన్ చేసి, వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

ప్రభాత సమాచారం Digital Edition
నిర్మల్ జిల్లా వార్తలు
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY



# నిషేధిత మత్తుపదర్థాలను జిల్లాలో సంపూర్ణంగా నిర్మూలించాలి

■ అధికారులను ఆదేశించిన
నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

నిషేధిత మత్తుపదర్థాలను సంపూర్ణంగా నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి ఆమె మత్తు పదార్థాల నిర్మూలనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గంజాయి సహా నిషేధిత మత్తు పదార్థాల నిర్మూలనకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. యువత మత్తు పదార్థాల బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. గంజాయిని సాగుచేసినా, విక్రయించినా, రవాణా చేసినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మత్తు పదార్థాలను వినియోగించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థల్లో మత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత ప్రచారం కల్పించాలని, పోలీసు, ఎక్సైజ్ శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక బృందాల ద్వారా తనిఖీలు చేసి మత్తు పదార్థాలను నియంత్రించాలని సూచించారు. అంతర్రాష్ట్ర సరిహద్దులలోని చెక్ పోస్ట్ ల వద్ద నిరంతరం నిఘా నిర్వహించాలన్నారు. మత్తు పదార్థాల వినియోగం గురించి తెలిస్తే వెంటనే జిల్లా పోలీస్ నెంబర్ 8712671111కు తెలియజేయాలనీ, అలాగే టోల్ ఫ్రీ 1908 నంబరును సంప్రదించాలని, తద్వారా మత్తు పదార్థాలకు బారి నుంచి రక్షించవచ్చునన్నారు. మత్తు పదార్థాలకి బానిసైన వారిని విముక్తి కేంద్రంలో చేర్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. విద్యా, పోలీసు, ఎక్సైజ్ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో జిల్లాలోని విద్యాసంస్థల్లో మత్తుపదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పంట పొలాల్లో గంజాయి సాగు చేసినట్లు తెలిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందజేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాల వినియోగంపై సమాచారం ఉన్నట్లయితే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలన్నారు. మండలాల వారిగా ఇప్పటివరకు నమోదైన గంజాయి, ఇతర మత్తు పదార్థాల గురించి వివరించారు. మత్తు పదార్థాలను వినియోగించిన, ప్రోత్సహించిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతీ బుధవారం గ్రామాలలో కళాకారుల ద్వారా మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భైంసా ఏఎస్పీ అవినాశ్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జిల్లా ఎక్సైజ్ అధికారి రజాక్, డీఎస్పీ గంగారెడ్డి, డీఎంహెచ్వో రాజేందర్, ఎస్సీ అధికారి రాజేశ్వర్ గౌడ్, పోలీసు, ఎక్సైజ్ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

## ఓపిఎస్ ఆకాంక్షను ఓటు ద్వారా చాటుదాం

### సిపిఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి కృష్ణారావు



**ముథోల్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

ఉద్యోగ, ఉపాధ్యాయుల పాత పెన్షన్ యొక్క ఆకాంక్షను, ఆవశ్యకతను ఓటు ద్వారా చాటుదామని సి.పి.యస్ ఉపాధ్యాయ,అధ్యాపక ఎం.ఎల్.సి.అభ్యర్థి కృష్ణారావు పిలుపునిచ్చారు. నియోజకవర్గ కేంద్రమైన ముధోల్లోని ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆయన ఉపాధ్యాయులతో సమావేశమై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో రెండు లక్షల పైచిలుకు ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలు సి.పి.యస్. విధానంలో ఉన్నాయని, వీరందరి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాత పెన్షన్ సాధనతో పాటు అనేక సమస్యల పరిష్కారానికి 2025 మార్చ్‌లో జరగబోయే ఆదిలాబాద్-మెదక్-నిజామాబాద్ ఉపాధ్యాయ శాసనమండలి బరిలో సి.పి.యస్ ఉద్యోగుల తరపున తాను బరిలో ఉంటున్నానని, తెలిపారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. పాత పెన్షన్‌లో ఉన్నటువంటి ఉపాధ్యాయులు చాలామంది సి.పి.యస్ విధానంలో కొనసాగుతున్నారన్నారు.సి.పి.యస్ విధానం వచ్చి 20 సంవత్సరాలు అయిందని, త్వరలోనే రిటైర్మెంట్లు కూడా ప్రారంభమవుతాయని, వేలాదిమంది జీవితాలు రోడ్డున పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు అందుకే మన కుటుంబాలు భద్రంగా ఉండాలంటే ఈసి.పి.యస్ వ్యతిరేకతను ఓటు ద్వారా చాటాలన్నారు. గతంలో గెలిచిన వాళ్ళు నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

---

## గిరిజన రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా విద్యార్థుల ప్రతిభ



ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

**నిర్మల్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

గిరిజన రాష్ట్ర స్థాయి గేమ్స్, స్పోర్ట్స్ మీట్ - 2024 లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఈనెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు 3రోజుల పాటు ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్ క్రీడా ప్రాంగణంలో జరిగిన అయిదవ గిరిజన రాష్ట్ర స్థాయి గేమ్స్, స్పోర్ట్స్ మీట్ లో నిర్మల్ జిల్లాకు చెందిన గిరిజన ఆశ్రమ పాఠశాలల బాల, బాలికలు పలు క్రీడా విభాగాల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి జె. అంబాజీ తెలిపారు. క్యారామ్ బోర్డు, చేస్, ఖో ఖో, పోటీల్లో మొదటి స్థానంలో నిలవడం జరిగిందని తెలిపారు. అండర్-14 బాలికల కబడ్డి, అండర్-17 వాలీబాల్, అండర్-14 ఆర్చరీ పోటీలలో రెండో స్థానంలో, లాంగ్ జంప్ పోటీల్లో మూడో స్థానం లో నిలిచి ఉత్తమ ప్రదర్శన కనబరిచినట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులను ఏసీఎంఓ శివాజీ, క్రీడా అధికారి భుక్య రమేష్, ఆశ్రమ పాఠశాలల హెడ్మాస్టర్లు అనుష, రాంజీ, ఉపాధ్యాయులు తదితరులు అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

---



### గౌడజన హక్కుల పోరాట

## సమితి అధ్యక్షులుగా చేపూరి

**కుభీర్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రనికి చెందిన చేపూరికనక గౌడ్‌ను గౌడజన హక్కుల పోరాట సమితి గౌరవ అధ్యక్షులుగా శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఉన్న ఆయా గ్రామాల గౌడ కులస్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా వారి సమస్యలను వెను వెంటనే పరిషక్రించేలా కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వం తరుపున అన్ని సౌకర్యాలు గౌడ కులస్తులకు అందేలా చూస్తామని తెలిపారు.

---

## రైతులు దళారులను నమ్మిమోసపోవద్దు

### పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఏలేటి

**సారంగాపూర్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**



మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సీసీఐ మార్కెట్ అధికారులతో కలసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రంలోనే 8 నుంచి 10 శాతం తేమ ఉన్న పత్తికి క్వింటాల్ రూ.7,521 మద్దతు ధర పొందాలని సూచించారు. అనంతరం రైతు వేదిక భవనంలో కళ్యాణ లక్ష్మీ , షాది ముబారక్ చెక్కులు,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధి దారులకు అందజేశారు అలాగే కౌట్ల(బి) గ్రామం నుండి అడెల్లి తండా కు రూ.2 కోట్ల 40 లక్షల నిధులతో ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హది,తహశీల్దార్ శ్రీదేవి, ఎంపీడీఓ లక్ష్మికాంత్ రావు, బీజేపీ మండల అధ్యక్షులు కరిపే విలాస్ సీనియర్ నాయకులు చంద్ర ప్రకాష్ గౌడ్, రాంశంకర్ రెడ్డి, గంగా రెడ్డి, శ్రావణ్,చెన్న రాజేశ్వర్,సాహెబ్ రావు, సామల వీరయ్య, రాంరెడ్డి,భూమా రెడ్డి,తిరుమల చారి,మహేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

---

## పులి సంచారం.. భయాందోళనలో గ్రామస్తులు

**కుంటాల, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**



కుంటాల మండల కేంద్రం శివారులో శుక్రవారం మళ్లి పులి కనిపించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. కొంత మంది నీటిపారుదల ప్రాజెక్టు కాలువ వద్ద పులిని చూసినట్లు తెలిపారు. అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా ఎఫ్ఆ ర్ఓ వేణుగోపాల్, డిఆర్ఓ రేష్మ, ఎఫ్బిఓ హరిలత పులి పాదముద్రలను సేకరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధి కారులు సూచించారు. తమ గ్రామ సమీపంలోని అడవుల్లో పులి ఉండడంతో భయంతో జీవిస్తున్నామని స్థానికులు తెలిపారు.

విలేకరులు కావలెను
ప్రజా సమస్యలే అజెండాగా అక్షరాలు సంధించే సామర్థ్యం ఉన్న పాత్రికేయులు కావలెను. తెలుగులో రాయగల సమర్థత సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు..
ప్రభాత సమాచారం మీకు సరైన వేదిక.
నిర్మల్ జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో రిపోర్టర్లు కావలెను
నిర్మల్ సిటీ, సోన్, లక్ష్మణచాంద, దిలావర్‌పూర్, నర్సాపూర్ (జి)
సారంగాపూర్, ఖానాపూర్, మామడ, కుంటాల
కుభీర్, బాసర, తానూర్, లోకేశ్వరం, పెంబి, దస్తూరాబాద్
ప్రభాత సమాచారం ఆదిలాబాద్ Digital Edition
ఆసక్తి ఉన్నవారు
9440977660, 9110718194
నెంబర్‌కు ఫోన్ చేసి, వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



### రిమ్స్‌లో ఈనెల 11 ఉచిత

## గ్రహణం, మొర్రి, వైద్య శిబిరం

**ఆదిలాబాద్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో ఈనెల 11న 0-18 సంవత్స రాలు గల పిల్లలకు ఆర్బీఎస్కే, డీఈఐసీ ఆధ్వర్యంలో గ్రహణం మొర్రి, పెదాల చీలిక, అంగిలి చీలిక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డా.నరేందర్, ఆర్బీఎస్కె సమన్వయ కర్త డా.శ్రీనివాస్ వైసి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంబంధిత వ్యాధులకు ఏవిఆర్ హాస్పిటల్ హైదరాబాద్ వైద్యులు బృందంతో పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు రిమ్స్ లోని అవుట్ పేషెంట్ బిల్డింగ్ రెండో అంతస్తు గది, నంబర్ 46లో ఈ శిబిరం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో జరుగుతుందని పేర్కొన్నారు. కావున ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### సొంత ఖర్చులతో వ్యవసాయ

## రహదారికి మరమ్మతులు



**ముథోల్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రమైన ముథోల్‌లోని ధర్మబాద్ రోడ్డు నుండి ఎల్వాత్ రహదారికి అనుకొని ఉన్న బదపహాడ్ దర్గాకు వ్యవసా యదారులు వెళ్లే దారి వర్షానికి తెగిపోయింది. గత 15 సంవత్స రాల క్రితం గ్రావెల్ వేస్తామని భూమి పూజ కూడా చేయడం జరిగింది. కానీ ఇప్పటివరకు మోరము కానీ అక్కడ కల్వర్టు నిర్మించడం జరగలేదు. వ్యవసాయదారులకు చేన్లోకి వెళ్లామంటే ట్రాక్టర్లు కూడా వెళ్లలేని పరిస్థితిలో రోడ్డు అధ్వానంగా మారింది. దాన్ని వెంటనే గడ్డం సుభాష్ సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించారు. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

## మహాసభలను విజయవంతం చేయాలి




**ఇచ్చోడ, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

టియూటిఎఫ్ సంఘం ఆవిర్భావం తర్వాత మొట్టమొదటిసారిగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం 10వ తేదీన నిర్వహి స్తున్న తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియూటిఎఫ్) 14వ రాష్ట్ర మహాసభల పోస్టర్లను జడ్పీఎస్ఎస్ ఇచ్చోడ ఆవరణలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సురేష్ జోషి, ఇచ్చోడటియూటిఎఫ్ మండల అధ్యక్షులు బత్తుల భూమయ్య ,టియూటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి దారవత్ అశోక్ , జిల్లా కార్యదర్శి సోమ లచ్చారెడ్డి, పన్నాల రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఇచ్చోడ మండల అధ్యక్షులు ఇ.భూమయ్య మాట్లాడుతూ ఇచ్చోడ మండలంలోని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో ఈనెల 10న టిటిడి కళ్యాణ మండపం, ఆదిలాబాద్ లో నిర్వహిస్తున్న టియూటిఎఫ్ రాష్ట్ర మహాసభల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఇచ్చోడ ఉర్దూ మీడియం ,జడ్పీఎస్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

**కుభీర్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రమైన కుభీర్‌లో ముథోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నారా యణ్ రావు పటేల్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు బషీర్ ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల సంద ర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికామొత్తం లో హాజరై వేడుకలు జరుపుకున్నారు. దింతో ఒక్కరికి ఒక్కరు మిఠాయి లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు షేక్ బషీర్ మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి ఒక్క హామీలను క్రమం తప్పకుండ నెరవేర్చేందుకు ప్రణాళికలు చేపట్టడం జరుగుతుంది ఇప్పటికే రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బాస్ 200 యూనిట్స్ విద్యుత్, తదితర పథకాలు అమలు పరిచడం జరిగిందని అన్నారు. దింతో మిగితా పథకాలు త్వరలోనే అమలు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొట్టె హనుమల్లు బంక బాబ్బ జెడి రామ్, వివేకానంద కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌లో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

**ఆదిలాబాద్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**



ప్రజా పాలనతో ప్రజలకు సంక్షేమ పథకాలను అంది స్తున్న రేవంత్ రెడ్డి వచ్చే పదేండ్ల వరకు సీఎంగా కొనసా గుతారని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ముఖ్యమంత్రి పుట్టిన రోజు వేడు కలను ప్రజా సేవ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులతో కలిసి కేక్ కట్ చేసి తినిపించి సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా కంది శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. పలువురు స్వచ్చందంగా పాల్గొని రక్తదా నం చేశారు. అనంతరం ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారులు, ఉద్యోగులు, రైతులు, మహిళాలను సత్కరిం చారు. ఈ సందర్భంగా నియోజవకర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమంమం కోసం సీఎం రేవంత్ రెడ్డి అనేక కార్యక్రమాలు చేపట్టా న్నారు. గత సంవత్సరం నవంబర్ 8న ఆదిలాబాద్ జిల్లాలో బహిరంగ సభ నిర్వహించి ఇక్కడి నుంచే ఎన్నికల ప్రచారం మొదలు పెట్టారని, ఆదిలాబాద్ పై సీఎంకు ప్రత్యేక అభిమానం ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఉచిత కరెంట్ బిల్లు, ఐదు వందల రూపాయలకే గ్యాస్, రైతు రుణమాఫీ ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఏ విధంగానైతే ప్రజల ఆధారణ పొందారో.. అదే విధంగా రేవంత్ రెడ్డి ఆధారణ పొందారన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలన మరో పదేండ్లు కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గిమ్మసంతోష్ రావు, లోక ప్రవీణ్ రెడ్డి, కౌన్సిలర్ సంద నర్సింగ్, లక్ష్మణ్ ,దేరా కృష్ణారెడ్డి, ఎంఏ షకీల్ పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

**ఆదిలాబాద్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**



గుండెపోటుతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. పట్టణంలోని సుభాష్ నగర్ కాల నీకి చెందిన గొంటిముక్కుల విజయ్(32)కు శు క్రవారం ఆయన నివాసంలో ఒక్కసారిగా ఫిడ్స్‌రాగ అస్వస్థతకు గురయ్యారు. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే రిమ్స్‌కు తరలించారు. వైద్యులు పరిశీలించి ఈసిజీ చేశారు. అయితే అప్పటికే గుండె పోటుతో మృతిచెందినట్లు కుటుంబీకులు తెలిపారు. దీంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పో వడంతో పిల్లల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. శనివారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

## సీఎం జన్మదిన వేడుకలు..

**బోథ్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడు కలను కాంగ్రెస్ శ్రేణులు జరుపుకున్నారు. సోనాల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కేకును కట్ చేసి మిఠాయిలు పంచి పుట్టినరోజు వేడుకలను నిర్వహిం చారు. బోథ్ పట్టణంలో అశ్విన్ రెడ్డి ఆధ్వర్యంలో బోథ్ కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాం క్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోనాల కాంగ్రెస్ నాయకులు అనిల్, రమేష్, పోతన్న, విజయ భాస్కర్ రెడ్డి, పోతున్న, రాము, నారాయణ, గంగా రెడ్డి, సంతోష్ బోథ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## కులగణనకు సహకరించాలి

**జన్నారం, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక మరియు ఆర్థిక,విద్య మరియు కుల గణన సర్వే ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది. ఈ సర్వే శనివారం నుంచి మొదలవుతుంది కావున ప్రజలు అందరూ ఇంటికి వచ్చిన అధికారులకు మీ యొక్క వివరాలు అందచేసి సర్వేకు సహకరించాలని పోనకల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాహుల్ కోరారు.

## 10న మాజీ ఎమ్మెల్యే వర్ధంతి సభ

**ఆదిలాబాద్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

సీపీఐ పార్టీని జిల్లాలో విస్తరించి, ప్రజా సమస్యలపై ఉద్యమించిన మహనీయుడు మాజీ ఎమ్మెల్యే, కామ్రేడ్ దాజి శంకర్ అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ లోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఈనెల 10న తాంసి మండలం ఈదుల్ల సావర్గామ నిర్వహించనున్న మాజీ ఎమ్మెల్యే దాజి శంకర్ 38 వర్ధంతి సభ విజయవంతం చేయాలని కోరారు. నేత లు అరుణ్ కుమార్, కుంటాల రాములు ఉన్నారు.

### ఓటుహక్కును ప్రతీ ఎన్నికలో

## వినియోగించుకోవాలి

### అదనపు కలెక్టర్ శ్యామలదేవి

**ఆదిలాబాద్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును నమోదు చేసుకోవడంతో పాటు దాన్ని ప్రతి ఎన్నికల్లో వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ శ్యామల దేవి అన్నా రు. స్వీప్ కార్యక్రమంలో భాగాంగా ఓటరు నమోదుపై అవగాహన కల్పించేల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాలలో రంగోలి పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని రంగు రంగు ముగ్గులను వేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమాలు ఓటరు నమోదుపై అదనపు కలెక్టర్ అవగాహన కల్పించారు. కాగా రంగోలిలో గెలుపొందిన వారికి త్వరలోనే బహుమతులను అందిస్తామన్నారు. ఈ సంద ర్భంగా అదనపు కలెక్టర్ శ్యామల దేవి మాట్లాడుతూ మంచి నాయకత్వాన్ని ఎన్నుకొడానికి రాజ్యాంగం ద్వారా ఓటు హక్కు వచ్చిందన్నారు. 18 సంవ త్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం జనవరిలోనే నమోదు ఉంటుందన్నారు. గత సంవత్సరం ఎన్నికల సంవత్సరం కావడంతో నాలుగు సార్లు నమోదుకు అవకాశమిచ్చా రన్నారు. కొత్త నమోదుకు ఫాం6, తొలగింపుకు ఫాం 7, మార్పులు చెర్పులు ఫాం 8 ద్వారా చేసుకుకోవచ్చన్నారు. ఇతరులకు కూడా విద్యార్థులు తెలియ జేయాలన్నారు. స్వీప్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

ఉట్నూర్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఉట్నూరు మండలంలోని లక్కారం నుండి పండరీపూర్ వరకు భక్తులు చేపట్టిన పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విట్టల్ రుక్మిణి దేవతలను దర్శించుకొని,పల్లకిని మోసి,ఊరేగింపుగా వెళ్లి భక్తులకు సాగనంపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏటా కార్తీక మాసాన్ని పురస్కరించుకొని భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో పాదయాత్ర చేపట్టి మహారాష్ట్రలోని పండరీ పూర్ విట్టల్ రుక్మా యిని దర్శించుకుంటారని తెలిపారు.ఆధ్యాత్మికతోనే మనసుకు ప్రశాంతత కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలన్నారు. భారతదేశ భిన్న సంస్కృతి-సంప్రదాయాలకు నిలయ మని పేర్కొన్నారు.సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుడిని వేడుకున్నారు. మాజీ జెడ్పి చైర్మన్ రాథోడ్ జనార్ధన్, తుకారం మహారాజ్, మారుతీ మహారాజ్,విట్టల్ మహారాజ్ పాల్గొన్నారు.





# విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి

కడెం, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)

రాష్ట్రంలోనాణ్యమైన విద్యను అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం కడెం మండలంలోని అంబర్పేట గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు నోటు బుక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కోసం సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాలుగా అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు.



# ఆశ్రమ పాఠశాల విద్యార్థినికి అస్వస్థత

మంచిర్యాల, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)

జిల్లా కేంద్రంలోని సాయికుంట గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని మళ్ళీ అస్వస్థతకు గురయ్యారు. ఈ నెల 6న పదో తరగతి విద్యార్థినులు 12 మంది అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స అనంతరం డిశార్జ్ అయ్యారు. వారిలో శ్రీలత అనే విద్యార్థినికి విరేచనాలు కావడంతో గురువారం హాస్టల్ వార్డెన్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చేర్పించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అబ్జర్వేషన్‌లో ఉంచామని, పూర్తిగా కోలుకున్న తర్వాతే డిశార్జ్ చేస్తామన్నారు.

# పొలంలో వేలాడుతున్న విద్యుత్ తీగలు

ముథోల్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)

మండల కేంద్రమైన ముథోల్ లోని బుద్ధ నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సమీపంలో ఎల్వత్ రోడ్డుకు ఆనుకొని ఉన్న పంట పొలంలో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి. వరి పంట కోత పనులు ప్రారంభం కావడంతో విజయ్ అనే రైతు హార్వెస్టర్ను తీసుకువచ్చాడు. అయితే విద్యుత్ తీగలు కిందికి వేలాడడంతో పంట కోత పనులు ముందుకు సాగలేదు. హార్వెస్టర్కు విద్యుత్ తీగలు తగిలే అవకాశం ఉండడంతో మధ్యలోనే వరి పంట కోత పనులు ఆగిపోయాయి. దీంతో రైతు ఆందోళనకు గురి అవుతున్నాడు. ప్రస్తుతం కూలీల కొరత ఎక్కువగా ఉండడంతో యంత్రాల ద్వారానే కోత పనులు చేపడుతున్నారు. విద్యుత్ తీగలు ప్రమాదంగా మారిన విషయం సిబ్బందికి తెలిపిన స్పం దించకపోవడంతో పంట కోత పనులు ఆగి పోయాయని ఆవేదన వ్యక్తంచేశాడు. విద్యుత్‌శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రమాద భరితంగా మారిన విద్యుత్ తీగలను సరిచేయాలని రైతు కోరుతున్నాడు.



# జిల్లా అభివృద్ధి కోసం పోరాటాలకు సిద్ధం కావాలి

మందమర్రి, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)

ఆరు గ్యారంటీలు ప్రకటించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అనంతరం వాటి అమలును విస్మరించిందని, ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు తెలపాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారంశ్రీకృష్ణ ఫంక్షన్‌హాలులో నిర్వహించిన జిల్లా పార్టీ మూడో మహాసభలకు ఆయన అతిథిగా హాజరయ్యారు. ముందుగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం తప్ప ఇతర హామీలు అమలు కాలేదన్నారు. అధికారంలోకి రావడం కోసం అన్ని పార్టీలు హామీలు ఇవ్వడం గెలిచిన తర్వాత మర్చిపోవడం సాధారణమైందన్నారు. జిల్లాలో పుష్కలంగా నీటి వనరులు ఉన్నా ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తప్పడం లేదన్నారు. గత పాలకులు కాసుల కోసం కక్కుర్తి పడి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేశారని అది పగుళ్లు తేలి పనికి రాకుండా పోయిందన్నారు. ఈ ప్రాజెక్టులో లక్షల కోట్ల కుంభకోణం జరిగిందని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై విచారణ వేగవంతం చేయాలన్నారు. ఈ ప్రాజెక్టు తుమ్మిడిహట్టిలో నిర్మాణం చేస్తే నీటి ఇబ్బందులు ఉండేవి కావని తెలిపారు. ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప ప్రజల జీవన విధానంలో ఎలాంటి మార్పులు రావడం లేదన్నారు. కేంద్రం పెట్టుబడిదారులకు పెద్ద పీట వేస్తూ సామాన్య ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. జాతీయ పరిశ్రమలను ప్రైవేటుపరం చేస్తూ ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. పోరాటాలతోనే హక్కులు సాధ్యమవుతాయన్నారు. జిల్లా కార్యదర్శి సంకె రవి, నాయకులు పైళ్ల ఆశయ్య, కనికరం అశోక్, దాసరి రాజేశ్వరి, ఎర్మ పున్నం, సత్యనారాయణ, కమలకుమారి, నర్సింగరావు, దూలం శ్రీనివాస్, దుంపల రంజిత్‌కుమార్, బోడెంకి చందు, అశోక్, రాజారాం తదితరులు పాల్గొన్నారు.




# చట్టాలపై సదస్సు

ఆసిఫాబాద్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు శ్రీ ప్రభాకర్ రావు అడిషనల్ ఎస్పీ పర్యవేక్షణ లో శుక్రవారం ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని బూరుగూడ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల బాల బాలికలకు షీటీం ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాల బాలికలకు గుడ్ టచ్ మరియు బ్యాట్ టచ్ , ఫోక్సో చట్టం గురించి మరియు పోక్సో చట్టం ప్రకారం అమలులో ఉన్న శిక్షల గురించి,బాల్య వివాహ నిరోధక చట్టం గురించి వివరించడం జరిగింది. అత్యాచార బాధితులు భరోసా సెంటర్ ను ఎలా ఆశ్రయించవచ్చు వారికి భరోసా సెంటర్లో లభించే సదుపాయాలు మరియు సేవల గురించి వివరించడం జరిగింది. బాలబాలికలకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌తో ఎలా ముందుకు వెళ్లాలో వివరించడం జరిగింది. ప్రస్తుత సమాజంలో ఉన్న పరిస్థితులను గురించి అవగాహన కల్పించడం జరిగింది. మొబైల్ ఫోన్స్ ద్వారా ఉండే లాభాలు, నష్టాలు గురించి తెలియజేశారు. మహిళలపై హింస, ఈవ్టీజింగ్, సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీంను సంప్రదించాలని, ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీం, భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయని, అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. ఆసిఫాబాద్ సబ్ డివిజన్ షీ టీం నెంబర్ 87126 70564, భరోసా నెంబర్ 8712670561,చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భరోసా ఉమెన్ ఎస్సై తిరుమల, ఆసిఫాబాద్ సబ్ డివిజన్ షీ టీం సభ్యులు సునీత హెడ్ కానిస్టేబుల్, స్వప్న, శ్రీలత కానిస్టేబుల్స్, స్కూల్ హెడ్మాస్టర్ శ్యామ్ సుందర్ మరియు మరియు పాఠశాల విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభాత సమాచారం

# MOVIE TIME

శనివారం । 9 నవంబర్ । 2024


## హోంబాలే తో ప్రభాస్..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఇప్పటికే వరుస ప్రాజెక్ట్‌లను లైన్‌లో పెట్టిన డార్లింగ్ తాజాగా కన్నడ ఇండస్ట్రీ టాప్ బ్యానర్‌తో 3 ప్రాజెక్ట్‌లను సంతకం చేశాడు. కేజీఎఫ్, కేజీఎఫ్-2, కాంతార, సలార్ వంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్లు తీసిన నిర్మాణ సంస్థ హోంబాలే ఫిలింస్ తాజాగా ప్రభాస్‌తో బంఫర్ ఆఫర్ కొట్టేసింది. ప్రభాస్‌తో ఒక్క సినిమా తీస్తేనే అదృష్టం అనుకుంటున్న సమయంలో ఏకంగా మూడు ప్రాజెక్ట్‌లను ఒప్పందం చేసుకుంది. అవును 2026 నుంచి 2028 వరకు ప్రభాస్‌తో మూడు భారీ ప్రాజెక్ట్‌లు ఉండబోతున్నట్లు హోంబాలే ఫిలింస్ ప్రకటించింది. రెబల్ స్టార్ ప్రభాస్‌తో భారీ ప్రాజెక్ట్‌లలో భాగమవుతున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఏడాదికో క్రేజీ ప్రాజెక్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాం. ముందుగా సలార్ 2 రాబోతుంది అంటూ హోంబాలే వెల్లడించింది. దీన్ని బట్టి చూస్తే.. ప్రభాస్ మరో నాలుగు సంవత్సరాలు ఫుల్ బిజీగా ఉండనున్నట్లు తెలుస్తోంది.



## అప్పుడో.. ఇప్పుడో.. ఎప్పుడో

## యాక్షన్ థ్రిల్లర్..

యువ హీరో నిఖిల్ నటించిన సినిమా "అప్పుడో ఇప్పుడో ఎప్పుడో" మూవీ థియేటర్లలోకి వచ్చింది. ఎప్పుడో షూటింగ్ కంప్లీట్ అయ్యిన ఈ సినిమాని సడెన్ గా థియేటర్లలోకి వదిలారు. మరి ఈ సినిమా ఎలా ఉందో.. ప్రేక్షకులను ఎంత మేరకు మెప్పించిందో సమీక్షలో చూద్దాం.



**ఇది కథ..**

రిషి(నిఖిల్ సిద్దార్థ్) రేసర్ కావాలని కలలు కంటాడు. ఆ క్రమంలోనే తొలి చూపు లోనే తార (రుక్మిణి వసంత్) తో ప్రేమలో పడతాడు. కానీ ఒక మిస్ కమ్యూనికేషన్ మూలాన తను లండన్ వెళ్లిపోతాడు. ఈ క్రమంలో తనకి తులసి అలియాస్ చుంబన(దివ్యాన్షా కౌశిక్) ప్రేమంటూ కలుస్తుంది. మరో పక్క అక్కడే లోకల్ డాన్ అయిన భద్రి నారాయణ(జాన్ విజయ్) తన రైట్ హ్యాండ్ మున్నా(అజయ్) తో అక్కడే ఇంట్రెస్ట్ కి అప్పు ఇస్తుంటారు. మరి వీరికి కావాల్సిన ఒక డివైస్ మిస్ అవ్వడం అందులోకి రిషి ఎంటర్ అవుతాడు. మరి ఆ డివైస్ ఏంటి? అందులో ఏముంది? రిషి ఏం చేశాడు అనే విషయం తెలియాలంటే థియేటర్లకు వెళ్లాల్సిందే.

**ప్లస్ పాయింట్స్..**

ఈ సినిమాలో నిఖిల్ నటనతో ఆకట్టుకున్నాడు అని చెప్పాలి. తనతో పాటుగా యంగ్ హీరోయిన్ రుక్మిణీ వసంత్ ఈ సినిమాతోనే తెలుగులో ఎంట్రీ ఇచ్చింది. మంచి లుక్స్ అండ్ నిఖిల్ తో కెమిస్ట్రీ బాగుంది. ఇక వీరితో పాటుగా మరో యంగ్ నటి దివ్యాన్షా కౌశిక్ కూడా మంచి పెర్ఫార్మన్స్ చేసింది అని చెప్పొచ్చు. తనకిచ్చిన గ్రే షేడ్ ని బాగా చూపించి ఆకట్టుకుంది. ఇంకా వైవా హర్ష కామెడి బాగుంది.

**మైనస్ పాయింట్స్:**

నిడివి చిన్నదే అయినప్పటికీ కథనం చాలా స్లోగా బోరింగ్ గా సాగుతున్నట్టు అనిపిస్తుంది. అలాగే ఇంటర్వెల్ వరకు కూడా సినిమాలో పెద్దగా ఎంగేజ్ చేసే అంశాలు ఏవీ అంతగా కనిపించవు. నిఖిల్ నుంచి ఆ మధ్య కాలంలోనే ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్స్ ఇచ్చిన హై మూమెంట్స్ ఈ సినిమాలో అయితే లేవని చెప్పొచ్చు. ఇంకా సెకండాఫ్ కొంచెం ఓకే కానీ అందులో కూడా చాలా వీక్ అంశాలు ఉన్నాయి. ఒక్క క్లైమాక్స్ పోర్షన్ మినహా సెకండాఫ్ కూడా డల్ గానే సాగుతుంది.



## నీలి అందం..

అందాల భామ కియారా అద్వానీ గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో పోషిస్తున్న గేమ్‌ఛేంజర్ నటిస్తున్న విషయం తెలిసిందే. నవంబర్ 9న లక్నోలో గేమ్ ఛేంజర్ టీజర్ గ్రాండ్‌గా లాంచ్ చేయబోతున్న విషయం తెలిసిందే. నవంబర్ 9న మూడు రాష్ట్రాలు 11 థియేటర్లలో సాయంత్రం 4:30 గంటల నుంచి సెలబ్రేషన్స్ ఉండబోతున్నాయని తెలియజేశారు. మరోసారి టీజర్ డేట్ గుర్తు చేస్తూ కియారా అద్వానీ లుక్ విడుదల చేశారు. నీలం రంగు కాస్ట్యూమ్స్‌లో హొయలుపోతూ అందాలు ఆరబోస్తున్న లుక్ నెట్టింట హల్ చల్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఈ చిత్రంలో రాజోలు సుందరి అంజలి మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

SHANKAR'S

GAME CHANGER

PRODUCED BY RAJU-SHIRISH

## మెట్లపై జారి పడిన దేవరకొండ

రౌడీ హీరో విజయ్ దేవరకొండకి తృటిలో ప్రమాదం తప్పింది. మెట్ల మీద నుంచి దిగుతుండగా.. స్లిప్ అయ్యి జారి పడ్డాడు. హీరియే పాటతో క్రేజ్ తెచ్చుకున్న బాలీవుడ్ సెన్సేషనల్ సింగర్ జాస్లీన్ రాయల్ విజయ్ దేవరకొండతో ఒక ప్రైవేట్ ఆల్బమ్ చేస్తున్న విషయం తెలిసిందే. 'సాహిబా' అంటూ ఈ ఆల్బమ్ రానుండగా.. ఇందులో విజయ్ సరసన రాధిక మోహన్ నటిస్తుంది. ఇప్పటికే రాధికా- జస్లీన్ రాయల్ కాంబినేషన్‌లో వచ్చిన 'నై జానా' సాంగ్ సూపర్ సెన్సేషనల్ హిట్‌గా నిలిచింది. దీంతో ఈ సాంగ్ ఎలా ఉండబోతుందని ప్రేక్షకుల ఎదురుచూస్తున్నారు. ఈ ఆల్బమ్‌కి సంబంధించి ఇప్పటికే ఫస్ట్ లుక్‌లు విడుదల చేయగా.. ఆకట్టుకుంటున్నాయి. ఈ సాంగ్‌ను నవంబర్ 15న విడుదల చేయనున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా సాహిబా ప్రమోషన్స్‌లో పాల్గొన్న విజయ్‌కి తృటిలో ప్రమాదం తప్పింది. ఈ ఆల్బమ్ ప్రమోషన్స్ కోసం మెట్ల మీద నుంచి దిగుతుండగా.. విజయ్ జారి పడ్డాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి.





## రూ.4.80కోట్లతో ఖానాపూర్‌లో
# అభివృద్ధి పనులకు శ్రీకారం

- ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం
- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు
- స్మశాన వాటికను ప్రారంభించిన ఎమ్మెల్యే...
- ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు
- నవగ్రహ శిఖర ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే





**ఖానాపూర్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

గ్రామాలను, వార్డులను అన్ని విధాలుగా అభివృద్ధి పరచడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని 1నుండి మొదలుకొని 12 వార్డులలో రూ.4.80 కోట్ల టియుఎఫ్ఐడిసి నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు భూమి పూజ చేశారు.

**స్మశాన వాటికను ప్రారంభించిన ఎమ్మెల్యే...**

ఖానాపూర్ పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో నూతనంగా నిర్మించిన స్మశాన వాటికను ఎమ్మెల్యే ప్రారంభించారు.

**ఖానాపూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు...**

పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి ఇరువురికి తినిపించారు. అనంతరం పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించారు.

**నవగ్రహ ధ్వజ శిఖర ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే..**

రాజురలో శ్రీశ్రీశ్రీ శివ పంచాయతన శివ మార్కండేయ నవగ్రహ ధ్వజ శిఖర ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. గ్రామాల్లో,వార్డుల్లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామన్నారు. మండల కేంద్రంలో ఉద్యోగం పార్కు ఏర్పాటు చేయడం జరిగిందని,అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని ప్రజలు ఈ పార్క్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పేదే చేస్తోందని, చేసేదే చెప్తుందని, ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని పేర్కొన్నారు. గ్రామాలను వార్డులను సుందరంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### చదువుకున్న పాఠశాలను సందర్శించిన
## బీహార్ గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ



**బోథ్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండలం కౌట గ్రామానికి చెందిన బొమ్మ కంటి రాజేందర్ వృత్తిరీత్యా ఐపీఎస్ అధికారి. ఆయన ప్రస్తుతం బీహార్ గవర్నర్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. శుక్రవారం ఆయన తన చిన్నప్పుడు చదువుకున్న బోథ్ మండలంలోని కౌట(బి) పాఠశాలను సందర్శించారు. పాఠశాల పరిసరాలను కలియ తిరుగుతూ తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. గ్రామస్తులు ఉపాధ్యాయులు ఐపీఎస్ అధికారిని సన్మానించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదని క్రమశిక్షణ కలిగిన విద్యను అభ్యసించాలని తద్వారా ఉన్నత లక్ష్యానికి చేరుకుంటారని విద్యార్థులకు సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ధ్రుడ సంకల్పంతో ముందుకు వెళ్లాలని సూచించారు. తాను ఈ స్థాయికి రావడానికి ప్రధాన కారణం చదువే అన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని తనకు చదువు చెప్పిన గురువులను పుట్టినరోజు మర్చిపోవద్దని అన్నారు. తనకు చదువు చెప్పిన గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. కౌటా గ్రామంలో పుట్టిన వాడిగా కౌటా గ్రామ అభివృద్ధికి,పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి ఎల్లప్పుడూ చేస్తానని అన్నారు.పదవి విరమణ తర్వాత కౌట (బి) గ్రామంలోనే ఉంటానన్నారు. నిర్మాణ దశలో ఉన్న పాఠశాల భవనాన్ని పూర్తి చేయడాని అధికారులతో మాట్లాడి నిర్మాణం తొందరగా పూర్తి కావడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శశిధర్ రెడ్డి, ఎస్సై ప్రవీణ్,రిటైర్డ్ టీచర్ వినాయక రెడ్డి, విడిసి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాజీ సర్పంచ్ గంగాధర్‌రవీందర్, సోమేశ్,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అస్వస్థతపై విచారణ



**మంచిర్యాల, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని సాయికుంటలో గల గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల అస్వస్థత ఘటనపై విచారణ కొనసాగుతోంది. విచారణలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఉట్నూర్ ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా పాఠశాలను సందర్శించారు. విచారణ జరిగిన సమయంలో మీడియాను, ఇతరులను లోనికి అనుమతించలేదు. విచారణ అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ పాఠశాల నుంచి 12 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని, వారిలో ముగ్గురు వాంతులు చేసుకున్నారని, మిగితా వారు బాగానే ఉన్నారని, అందరూ పాఠశాలలోనే ఉన్నారన్నారు. ఒక విదార్థిని ఆసుపత్రిలో అబ్జర్వేషన్‌లో ఉందని తెలిపారు. వారికి పెట్టిన ఆహారం, తాగునీటికి సంబంధించిన రిపోర్టులు కూడా సరిగ్గానే ఉన్నాయని ఆమె తెలిపారు. విద్యార్థినుల అస్వస్థతకు కారణం ఫుడ్ పాయిజన్ అయిఉంటుందా అని ఆమెను ప్రశ్నించగా పూర్తి స్థాయి విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామన్నారు.

**బాధ్యులపై చర్యలు తీసుకోవాలి...**

ఐటీడీఏ పీవోను కలిసేందుకు విద్యార్థి సంఘాల నాయకులు శ్రీకాంత్, కనుకుంట్ల సన్నీగౌడ్, తిరుపతి పాఠశాల వద్దకు చేరుకున్నారు. వారిని లోనికి అనుమతించకపోవడంతో పాఠశాల గేటు ఎదుట నిరసన తెలిపారు. విద్యార్థినుల అస్వస్థతపై సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. విచారణ అనంతరం పీవో బయటకు వచ్చాక అమెను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు నాసిరకమైన భోజనం పెడుతున్నారని, అందువల్లనే ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు అస్వస్థతకు గురై ఆసుపత్రుల పాలువుతున్నారని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని ఆమెను కోరారు.

# క్రీడాకారులు ప్రతీ పోటీలో పాల్గొనాలి



**ఆదిలాబాద్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

నేషనల్స్ ఆడాలనే లక్ష్యంతో క్రీడాకారులు ప్రతి పోటీలో పాల్గొనాలని ఓలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఎస్జీఎఫ్ అండర్ 17 హాకీ టోర్నమెంట్‌లో జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించారు. కాగా శుక్రవారం తిరిగి ఆదిలాబాద్ కు రాగా వారికి స్థానిక రైల్వే స్టేషన్లో స్వాగతం పలికి పూలమాలలతో స్వాగతం పలికారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో రావడంపై అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఓలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలూరి గోవర్దన్ రెడ్డి మాట్లాడుతూ.. అండర్ 17 టోర్నమెంట్లో రాష్ట్ర స్థాయిలో జిల్లా జట్టు ప్రథమ బహు మతి సాధించి జిల్లాలో హాకీ క్రీడాకు పూర్వవైభవం తీసుకురావడం అభినందనీయమన్నారు. ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో ప్రతిబ కనబర్చి నలుగురు క్రీడాకారులు నేషనల్‌కు ఎంపికయ్యారన్నారు. సీనియర్ జట్టులో చోటు సంపదించాలన్నారు జిల్లా గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి పార్థసారథి, కోచ్లు శ్రీను, శేఖర్, రవి, డేవిడ్ పాల్గొన్నారు.



### తెలంగాణ పునర్నిర్మాణ
## సాధకుడు సీఎం రేవంత్ రెడ్డి

**ఉట్నూర్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

పదేళ్లు కేసీఆర్ కుటుంబ పాలనలో దగా పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని పునర్ నిర్మాణం చేపట్టి, పేదల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకమైన పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డిదని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి బర్త్ డే వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అథితిగా హాజరై కేక్ కట్ చేసి తినిపించారు. సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు నిరంతరం కృషి చేస్తున్న ఏకైక సీఎం రేవంత్ రెడ్డని పేర్కొన్నారు. ప్రతి పేదవాడికి ఆరు గ్యారెంటీలు అందేలా కృషి చేస్తున్నారన్నారు. రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని, ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 2 లక్షల రూపాయలను మాఫీ చేశారన్నారు. కానీ కొందరు బీఆర్ఎస్, బీజేపీ నాయకులు సీఎంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. తన రాజకీయ జీవితంలో నేడు ఓ మర్చిపోని జ్ఞాపకమని గుర్తు చేశారు. జీవితాంతం సీఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటానన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.



# ఆర్జీయూకేటీలో ముగిసిన కృత్రిమ మేధ సదస్సు

**బాసర, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

ఆర్జీయూకేటీ బాసర నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసర్చ్ చండీగఢ్ సంయుక్త ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యలో కృత్రిమ మేధస్సు అనే అంశంపై అవగాహన సదస్సును నేటితో ముగిసింది. ముగింపు సమావేశానికి వీసీ గోవర్ధన్ హాజరై మాట్లాడుతూ కృత్రిమ మేధ అంటేనే వినూత్నత అని నేడు ప్రపంచవ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్నటువంటి సేవా రంగంలో కృత్రిమ మేధస్సు పాత్ర ముఖ్య భూమిక వహిస్తుందని తెలిపారు.

